
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## తేడాగా జగన్‌రెడ్డి మానసిక స్థితి

- వెంటనే చికిత్స చేయించాలి
- టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి

5

# మొంథా! అప్రమత్తం!!

అమరావతి (చైతన్య రథం): ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా మారింది. అండమాన్ దీవులకు పశ్చిమ-నైరుతి దిశలో దాదాపు 440 కిలోమీటర్ల దూరంలో.. విశాఖపట్నానికి ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో.. చెన్నైకి తూర్పు-ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో.. కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది దాదాపు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ 27న ఉదయానికి నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతం మీదుగా తుపానుగా బలపడే అవకాశం ఉంది. తరువాత ఇది వాయవ్య దిశగా.... ఆ తరువాత ఉత్తర-వాయవ్య దిశగా ప్రయాణించి.. 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది.

ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ.. 28 సాయంత్రానికి కాకినాడవద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ తీవ్ర తుపాను తీరందాటే సమయములో స్థిరమైన ఈదురు గాలులు గంటకు 90నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉత్తరకోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్లపడే అవకాశముంది.






- ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది.
- గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో కదులుతోంది.
- ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 510 కి.మీ, గోపాల్‌పూర్‌కి 1000 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది.
- సోమవారం ఉదయానికి తుపానుగా, మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడుతుందని అంచనా.
- మంగళవారం సాయంత్రం/ రాత్రి సమయంలో మచిలీపట్నం- కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం.
- తీరందాటే సమయములో గంటకు 90-110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం.
- సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలకు అవకాశం.
- ముఖ్యమంత్రి ఆదేశానుసారం ముందస్తు సహాయక చర్యలకు 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లాల్లో సిద్ధం.
- సముద్రం అలజడిగా ఉండి అలలు ఎగసిపడనున్నందున -మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు.
- అన్ని బోటింగ్ కార్యకలాపాలు బుధవారం వరకూ నిలిపివేత.
- బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధించాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచనలు.
  ప్రజలు సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దు.
- తీరంలోని గామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం.
- అత్యవసర సమాచారం, సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్‌లోని టోల్ ఫ్రీ 112, 1070, 18004250101లో సంప్రదించాలి.
- తుపాను సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు. ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి.
- నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు.

*సోమవారం.. (27-10-25):*

- బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీనుంచి అతిభారీ వర్షాలకు అవకాశం.
- కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు. మిగతా జిల్లాల్లో మోస్తరునుంచి భారీ వర్షాలకు అవకాశం

*మంగళవారం (28-10-25):*

- కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీనుంచి అతిభారీ వర్షాలు.
- ఉత్తరాంధ్ర, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరునుంచి భారీ వర్షాలకు అవకాశం.

*ప్రఖర్ జైన్*
*ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ*



- తీవ్ర తుపానును సమర్థంగా ఎదుర్కొందాం
- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో సన్నద్ధమవ్వండి
- అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా చూడాలి
- కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం టెలీకాన్ఫరెన్స్

2

*రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాను రాష్ట్రంపై 26 నుంచి 29 వరకూ ప్రభావం చూపించనుందన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీమేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రధానంగా 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగామారి తీరం దాటుతుందని.. అందుకు అనుగుణంగా సమర్థవంతంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.*

# ఆస్ట్రేలియా పర్యటన సంతృప్తికరం

- ఏపీ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరింది
- ఏడు రోజుల్లో విస్తృత భేటీలు
- ఎన్నో కొత్త ఆలోచనలు పంచుకున్నాం
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): ఆస్ట్రేలియాలో ఏడు రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్





ఆస్ట్రేలియా పర్యటన సాగింది. ఏడు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించిన లోకేష్.. వివిధ సంస్థలు, యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించారు. ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శనివారం మంత్రి లోకేష్ స్పందించారు. ఆస్ట్రేలియా పర్యటనపై పలు ఆసక్తికర విషయాలు తెలియజేశారు.

ఆస్ట్రేలియాలో ఏడు రోజుల పర్యటన ముగిసింది. ఏపీ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరింది. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు.. ఇండియా-ఆస్ట్రేలియా కౌన్సిళ్లు, సముద్ర ఆహార వాణిజ్య సంస్థలు, క్రీడా సముదాయాల ప్రతినిధులతో సమావేశాలు..ఈ పర్యటనను మరింత సార్థకంగా, అవగాహనాత్మకంగా మార్చాయి. మనం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతున్న దశలో మన శ్రామిక శక్తి మరింత బలోపేతం చేయడానికి ఉన్న అవకాశాలు పరిశీలించాను. పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ), నైపుణ్యాలు పెంపొందించుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాను. క్రీడలను కూడా ఆర్థిక వృద్ధి కార్యకలాపాలకు శక్తివంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. ఈ పర్యటన నుంచి ఎన్నో కొత్త అనుభవాలు, ఆలోచనలు తీసుకువెళ్తున్నాను. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.



## బీ అలెర్ట్!

మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశమున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌తో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో సూచించారు.

3



తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి, స్థానిక అధికారులను సమన్వయం చేసుకుంటూ సమర్థంగా తుపానును ఎదుర్కొందామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రేణులకు పిలుపునిచ్చారు.

3

# 'మొంథా'పట్ల అప్రమత్తం!

- తీవ్ర తుపానును సమర్థంగా ఎదుర్కోవాలి
- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో సన్నద్ధమవ్వండి
- అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా చూడండి
- కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29తేదీల్లో తీవ్రప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరందాటుతుందని,ఆ సమయంలో గంటకు 90నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదలనుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటినుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలన్నారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్యతరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్‌వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# ఈ దశాబ్దం మోదీదే..

## ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమన్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఈ దశాబ్దం మోదీదే. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వం -అని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందన్న విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్‌కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తానని చంద్రబాబు వెల్లడించారు. దుబాయ్ పర్యటన సమయంలో పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోంది" అన్నారు. "భారత్‌లో ఎంతో ఆసక్తి కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగేళ్లు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీదే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే" అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల పొదుపు పెరుగుతుందన్నారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారన్నారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యమని అన్నార. దుబాయ్ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలున్నాయని వివరించారు. 750 వరకు సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ... భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో కీలక మలుపు

- బస్సు ఢీకొట్టేందుకు ముందే బైక్ యాక్సిడెంట్
- తరువాత రోడ్డుపై పడిఉన్న బైక్‌ను ఈడ్చుకెళ్లిన బస్సు



కర్నూలు (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బస్సు ఢీకొనడానికి ముందే శివశంకర్ బైక్‌కి ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం మీడియాకు వెల్లడించారు.

శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్ పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత (సుమారు 2గంటలకు) తుగ్గలికి బయల్దేరారు. మార్గమధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియా షోరూమ్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ పోయించుకున్నారు. ఇందుకు సంబంధించిన సీసీ ఫుటేజీలో ఇద్దరూ ఉన్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను కూడా పక్కకు తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు.. బైక్ ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి పారిపోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# ఆన్‌లైన్‌లో భూమి తక్కువగా నమోదు చేశారు

## అధికారులపై చర్యలు తీసుకోవాలి - ప్రజావినతుల్లో బాధితుడి వినతి

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ, కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామానికి చెందిన ఆదినారాయణ సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో వారసత్వంగా సర్వే నెం.313-1లో 1.97సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. అన్నదమ్ముల భాగ పంపిణీలో భాగంగాతమకు య.49.05 సెంట్ల భూమి సంక్రమించింది. తమ పేరుపై ఆన్‌లైన్ చేశారు. పాసుబుక్ యూనియన్ బ్యాంక్‌లో పెట్టి క్రాప్ లోన్ తీసుకున్నాం. తర్వాత అధికారుల తప్పిదంవల్ల ఆన్‌లైన్‌లో 22సెంట్లు మాత్రమే నమోదు చేయడం జరిగింది. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ పరుచూరి అశోక్‌బాబుకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.



### భూమిని సబ్‌డివిజన్ చేయాలి

బాపట్ల జిల్లా బల్లికురవ మండలం మల్లాయపాలెం గ్రామానికి చెందిన గంగాధర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు సర్వే నంబర్లు 366-1, 366-2, 367-2, 367-3కింద మొత్తం 6 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో సక్రమంగా నమోదై ఉంది. ఇప్పటివరకు భూమి విభజన ప్రక్రియ జరగలేదు. గత ఒక సంవత్సరం నుంచి తహసీల్దార్ కార్యాలయాన్ని అనేక సార్లు సంప్రదించినప్పటికీ అధికారులు చేస్తామని చెప్పి వాయిదా వేస్తున్నారు. దీంతో వ్యవసాయ పనులు సక్రమంగా కొనసాగించలేక పోతున్నాం. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.



### ఇంటి కేటాయింపులో తప్పు సరిచేయాలి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన సంజీవ వరప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు స్వంత ఇల్లు లేక పోవడంతో ప్రభుత్వం కేటాయించే ఇల్లు కోసం అళ్లగడ్డలో అప్లై చేశాను. అయితే 25 ఫిబ్రవరి తేదీన ఇళ్లు మంజూరు అయినప్పటికీ తమకు సచివాలయం నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. అదే విషయంపై విచారణ జరిపినపుడు తమ తండ్రికి 2009 సంవత్సరంలో బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో ఒక ఇల్లు మంజూరు అయిందని కారణంచూపుతున్నారు. కానీ ఆఇల్లు ఎస్టీ కులానికి చెందిన వారికి మంజూరు అయింది. తన పేరును పొరపాటుగా ఆ పాత రికార్డులో జత చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడటం వల్ల తాను ఇల్లు పొందలేకపోతున్నాను. సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం




# ప్రవాసాంధ్రులకు బీమా పథకం

- దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ ఆధ్వర్యంలో అమలు

అమరావతి(చైతన్యరథం): ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయ్‌లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఏపీకి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యా ర్థుల కోసం ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ పథకాన్ని ఏపీ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి https://apnrts.ap.gov.in/insurance వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ఎన్ఆర్‌టీ ప్రతినిధులు తెలిపారు.

## మొంథా తుపానును ఎదుర్కొనేందుకు..
# అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం
- ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయండి
- కాకినాడ జిల్లా కలెక్టర్‌తో టెలీ కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టంచేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పవన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్ళరేవు మండలంపైనా తుపాన్‌ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండి. తుపాను షెల్టర్లలో ఆహారం,ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధంచేయాలని సూచించారు. రెవెన్యూ,వ్యవసాయ,నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు.

ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపైనా పవన్ ఆరాతీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదలశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు,ప్రజలకి సమాచారం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

## మొంథా' తుపాను నేపథ్యంలో..
# అప్రమత్తంగా ఉండాలి

- సీఎం చంద్రబాబు మార్గదర్శకాలు పాటించాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



అమరావతి (చైతన్యరథం): 'మొంథా' తుపాను తరుముకొస్తున్న నేపథ్యంతో అందరూ అప్రమత్తంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఇచ్చే సూచనలను తీరప్రాంత ప్రజలు కచ్చితంగా పాటించాలన్నారు. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# 'మొంథా'పై వైద్యారోగ్య శాఖ అప్రమత్తం

- వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రుల్లోనే ఉండాలి
- ముందస్తు జాగ్రత్తలపై మంత్రి సత్యకుమార్ దిశానిర్దేశం
- ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో వైద్యులు, ఇతర పారా మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడించారు. మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో శాఖాపరంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కార్యదర్శి సౌరభ్ గౌర్, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా శనివారం మంత్రి సత్యకుమార్‌యాదవ్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వాతావరణ కేంద్రం నుంచి అందే హెచ్చరికలు, సంకేతాలను పరిగణనలోకి తీసుకునేలా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల మధ్య సమ న్వయం ఉండాలని స్పష్టంచేశారు. గతానుభవాల్ని పరిగణలోకి తీసుకుని సమస్యాత్మక ప్రాంతాల్లో మరిన్ని ముందస్తు చర్యలు అవసరమని సూచించారు. ఈ క్రమంలో ఏ స్థాయిలోనూ అలక్ష్యం, నిర్లక్ష్యం కనిపించకూడదని హితవు పలికారు. తుపాను ప్రభావ పరిస్థితులు కుదుటపడేవరకు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వారు పనిచేసే ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఎపిడిమిక్ సెల్స్ ఏర్పాటు

ఈ సందర్భంగా కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఎపిడిమిక్ సెల్స్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు.పాము కాటు విరుగుడు మందు, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. అలాగే ప్రసవ తేదీకి దగ్గర్లో ఉన్న గర్భిణుల వివరాలు అందుబాటులో ఉన్నాయని, వీరి విషయంలో ప్రత్యేక జాగ్రత్తల్ని తీసుకుంటున్నామని తెలిపారు. తుపాను నేపథ్యంలో అంటువ్యాధుల నియంత్రణా చర్యల్లో భాగంగా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను కూడా సిద్ధం చేశామని చెప్పారు. విద్యుత్ సరఫరాకు అవరోధం తలెత్తితే వైద్య సేవలు కొనసాగించే విధంగా జనరేటర్ల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రుల సూపరింటెండెంట్లను, సీనియర్ వైద్యుల్ని అప్రమత్తం చేశామన్నారు. 108 అంబులెన్సులు, ఫీడర్ అంబులెన్స్‌లను అత్యవసర సమయంలో ఉపయోగించేలా మ్యాపింగ్ చేశామని వివరించారు.

# ముంచుకొస్తున్న 'మొంథా'

- రాష్ట్రానికి రెడ్ అలెర్ట్
- 28న కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం
- తీవ్ర ప్రభావం చూపనున్న తుపాను
- భారీ నుంచి అతిభారీ వర్షసూచన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి తుపాను ముప్పు ముంచుకొస్తోంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపాను.. రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28 రాత్రి కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో ఉత్తరాంధ్ర, ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిపే అవకాశం ఉందన్నారు.

ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఉత్తర – వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం సాయంత్రం కానీ, రాత్రికి కానీ తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం – కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ముందస్తు సహాయక చర్యల కోసం 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లాల్లో సిద్ధంగా ఉంచమన్నారు. ఇప్పటికే ప్రభావం చూపే జిల్లాల యంత్రాంగానికి తుపాను ఎస్వోపీ ( స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) అమలుపై సూచనలు ఇచ్చామన్నారు. సముద్రం అలజడిగా ఉండి అలలు ఎగసిపడనున్నందున నదులు, సముద్ర తీరాల్లో



చేపలు పట్టడం, అన్ని బోటింగ్ కార్యకలాపాలు బుధవారం వరకు నిలిపివేయాలని, అలాగే బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం కుడా నిషేధించాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. ప్రజలు సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని, అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమాచారం, సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు

### పాఠశాలలకు సెలవులు

ఈ నెల 27, 28, 29 తేదీల్లో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కృష్ణా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు కలెక్టర్ డీకే బాలాజీ సెలవులు ప్రకటించారు. మొంథా తుపాను కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి ఇళ్లకు వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. ఇది క్షేత్ర స్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

బాపట్ల జిల్లాలోనూ ఈ నెల 27, 28, 29న పాఠశాలలకు సెలవు ఇవ్వాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# అభివృద్ధి వినాశనకారి వైసీపీ

- ఆ పార్టీకి ఎందుకు ఓటేశామో ఆలోచించాలి
- టీడీపీ హయాంలోనే పాలకొల్లు అభివృద్ధి
- పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లు-ఆచంట రోడ్డుకు శంకుస్థాపన




పాలకొల్లు(చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని..అటువంటి పార్టీకి గత ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజలు కూడా ఆ పార్టీకి ఎందుకు ఓటు వేశామో ఆలోచించుకోవాలని జల వనరుల మంత్రి నిమ్మల రామానా యుడు పేర్కొన్నారు. పాలకొల్లు 10వ వార్డు ఎస్సీ ప్రాంతంలో శనివారం రూ.1.50 కోట్లతో పాలకొల్లు-ఆచంట ప్రధాన సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. పాలకొల్లు పట్టణంలో దళిత వార్డుల్లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పాలకొల్లులోని 10, 11 ఈ రెండు వార్డులకు కలిపి రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. ఒకనాడు దుర్వాసనతో మురికి కూపంగా ఆక్రమాలతో కనిపించే శంభుని చెరువుని అబ్దుల్ కలాం హెల్త్ పార్కుగా సుందరవనంగా నిర్మించాం. మరో 40 లక్షలతో పార్కును అభివృద్ధి చేశాం. పట్టణంలో 9, 12 వార్డుల్లో గల డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా తీర్చేలా పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రూ.3.50 కోట్లతో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తే గత ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెట్టకపోగా కనీసం రంగులు కూడా వేయలేదన్నారు. రూ.14 కోట్లతో దమయపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, రూ.15 కోట్లతో మంచినీటి పథకం పనులు చేపట్టామన్నారు. 2014-19లో టిడ్కో గృహాలను నిర్మిస్తే, 2019-24లో వైసీపీ ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టి 5 వేల కోట్లను పక్కదారికి మళ్ళించింద న్నారు. మరో 40 ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండేలా పాలకొల్లు నుంచి పెనుమదం వరకు ఆర్‌అండ్‌బీ రహదారిని సిమెంట్ రోడ్డుగా నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇదొక్కటే కాదు పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి వరుసలో ఉం చాలనే ఉద్దేశంతోనే పెద్దఎత్తున అభివృద్ధికి నిధులు తీసుకు వచ్చేం దుకు కృషి చేస్తున్నానని, వివరించారు. అందులో భాగంగానే పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి పనులకు నోచుకోలేదని, అటువంటప్పుడు ఆ పార్టీకి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా ఓటు వేశారో మీరే చెప్పాలన్నారు.

ఇప్పటికైనా అబద్ధాలు, అసత్య ప్రచారాలు చేసే మాయ మాటలను నమ్మకుండా పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వర రావు, ఉన్నమట్ల కబర్ధి, కొల్లి కొండప్రసాద్, తుల రామలింగేశ్వ రరావు, జక్కం పూడికుమార్, బత్తుల మేరీ నిర్మలకుమారి, బుగ్గే ఆనంద్ బుగ్గే బాబురావు, బుగ్గే రవి, సత్యనారాయణ, పీతల ఆనంద్‌కుమార్, బత్తుల శ్యామ్, శివకుమార్, మీసాల రామచం ద్రరావు, చీర సత్యనారాయణ, గోనేటిగణేష్, కొల్లు ఉదయ పవన్ కుమార్, నడిపల్లి రామాంజనేయులు, పొట్నూరి వెంకట రమేష్, సంగుల విజయలక్ష్మి, ఎర్రంశెట్టి దుర్గాభవాని ప్రసాదు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ, డేటా సెంటర్‌కి తేడా తెలియని సన్నాసి జగన్‌రెడ్డి

- నిన్న గూగుల్‌పై విమర్శలు.. నేడు తామే తెచ్చామంటూ భాష్యం
- అభివృద్ధిని అడ్డుకునేందుకు బురదజల్లుతున్నారు
- కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన దుర్మార్గుడు ఆయన
- కంపెనీలు తేవడం కట్టుకథలు చెప్పినంత సులువు కాదు
- రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా కుట్రలు చేస్తే తాట తీస్తాం
- ప్రజాప్రతినిధుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ(చైతన్యరథం): ఏఐకి..డేటా సెంటర్‌కి తేడా తెలి యని సన్నాసి జగన్‌రెడ్డి అని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. విజయవాడ ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యేలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు కృష్ణా జిల్లాను సర్వనాశనం చేసిన వైసీపీ నేతలు..ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణా జిల్లా అంటే అభివృద్ధికి, కళలకు నెలవుగా ఉండేదని.. గత ఐదేళ్లు బూతులకు, అరాచకాలకు కేం ద్రంగా వైసీపీ నేతలు మార్చారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకుని భవిష్యత్ కార్యాచరణపై చర్చించాం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అరాచకాలకు పాల్పడినా జిల్లా అభివృద్ధే కూటమి నాయకుల ప్రథమ లక్ష్యమ న్నారు. ప్రతినెలా జిల్లాలోని ఎమ్మెల్యేలందరం సమావేశమై జిల్లా లో చేయాల్సిన అభివృద్ధి గురించి, సమస్యల గురించి చర్చించు కుని వాటిని ముఖ్యమంత్రి వద్దకు, ఉప ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని తెలిపారు. కూటమి నాయకులం తా సమన్వయంతో ముందుకు వెళ్లడం వలనే 16 సీట్లు గెలుచు కున్నాం. అదే స్ఫూర్తితో జిల్లాను కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని వివరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాను సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కేంద్రంగా మారుస్తామని స్పష్టం చేశారు.

### ఒక్క చోటైనా కల్తీని నిరూపించారా?

కూటమి అధికారంలోకి వచ్చాక మెరుగైన మద్యం పాలసీని తీసుకురావడంతో పాటుగా, ఎక్కడా తప్పులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేయడం వల్లే మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ దందాను పట్టు కున్నాం. కల్తీ మాట వినిపించకుండా చేయడం కోసమే ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకొచ్చాం. షాపు యజమానులతో పాటుగా, వినియోగదారులు కూడా స్కాన్ చేసి బాటిల్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. ఇప్పటివరకు 1.50 లక్షల మంది యాప్ డౌన్ లోడ్ చేసుకోగా 3.20 లక్షల బాటిళ్లు స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడా ఒక్క ఫిర్యాదు కూడా నమోదవ్వలేదు. బెల్టు షాపులపై కూడా కఠినమైన చర్యలు తీసుకుంటున్నాం. బెల్టుషాపులు నిర్వహిస్తే మద్యం షాపు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. మద్యం కల్తీ గురించి గంటలు గంటలు ప్రెస్ మీట్ పెట్టే జగన్‌రెడ్డి.. ఒక్కచోటైనా కల్తీని నిరూపించారా అని ప్రశ్నించారు. గుడ్డకాల్చి మొహాన వేస్తామనే చందాన మద్యంపై ఆరోపణలు చేసి చేతులు దులుపుకుంటామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

### అరాచక శక్తిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి


రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉన్నపుడు మాత్రమే అభివృద్ధి సాధ్యం. ఇదే కూటమి ప్రభుత్వం మరో 15 సంవత్సరాలు కొన సాగుతుందన్నారు. ఇప్పటికే పెట్టుబడులకు పరిశ్రమలకు కేంద్రంగా ఏపీని మార్చాం. గూగుల్, క్వాంటం కంప్యూటింగ్, ఇండస్ట్రియల్, ఏరోస్పేస్, డ్రోన్, డిఫెన్స్ పరిశ్రమలు ఏపీలో ఏర్పాటయ్యాయి. అదే సమయంలో పోలవరం అమరావతి నిర్మాణంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తున్నాం. కోస్తాలో ఉన్న పోర్టులను కేంద్రంగా చేసుకుని ఆక్వా పరిశ్రమలను విస్తరిస్తున్నాం. ఇప్పటికే ఆస్ట్రేలి యాతో ఒప్పందాలు కూడా చేసుకున్నాం. నవంబరు 14, 15న విశాఖ కేంద్రంగా పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించబోతున్నాం. అభివృద్ధి బాటలో నడుస్తున్న రాష్ట్రంలో జగన్‌రెడ్డి లాంటి అరాచక శక్తులకు మరోసారి అవకాశం ఇవ్వకుండా చూసుకోవాలి. జగన్‌రెడ్డి అనే విధ్వంసకారుడిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, వసంత కృష్ణప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం రాజగోపాల్, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

### డేటా సెంటర్ పెడుతుంటే ఎందుకు కడుపు మంట

రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి రోజుకో రకంగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాడు. ఇష్టాను సారంగా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటి వరకు గూగుల్ సంస్థపై విమర్శలు గుప్పించిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు తానే గూగుల్ తీసుకొచ్చానని కొత్త భాష్యం చెబుతున్నాడు. డేటా సెంటర్‌కు..ఏఐకి.. కంప్యూటర్‌కు తేడా తెలియని సన్నాసి జగన్‌రెడ్డి. డేటాకు మైండ్ అనుసంధానిస్తే అదే ఏఐ అనడం ఆయన బుద్ధి రాహిత్యానికి నిదర్శనం. 2018లోనే ఏపీలో అదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి భూ కేటాయింపులు రద్దు చేసి తరిమేశాడు. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్దదైన డేటా సెంటర్ ఏపీలో ఏర్పాటు చేయడం జీర్ణించుకోలేక రకరకాలుగా ప్రవర్తిస్తున్నాడు. సుమారు 13 దేశా లను అనుసంధానం చేస్తూ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంటే ఎందుకింత కడుపు మంట అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు రాష్ట్ర సంపద కొల్లగొట్టి అభివృద్ధి లేకుండా చేసిన జగన్‌రెడ్డి.. ప్రజలు చీత్కరించినా అదే అరాచకాన్ని నమ్ముకున్నాడు. మద్యాన్ని పూర్తిగా నిషేధించిన తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతాని చెప్పి అధికారంలోకి రాగానే కల్తీ మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశాడు. అలాంటి కల్తీ జగన్ రెడ్డి.. ఇప్పుడు మద్యం కల్తీ గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే కల్తీ బ్రాండ్లు తీసుకురావడం నిజం కాదా? కల్తీ వ్యాపారానికి అడ్డంకులు ఉండకూడదనే ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేయడం నిజం కాదా? అని ధ్వజమెత్తారు.

# సానా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- పిల్లల్లో దృష్టి లోపాన్ని చిన్నతనంలోనే గుర్తించాలి
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి
- చిన్నారి నేత్రాలు-సంరక్షణ కార్యక్రమం ప్రారంభం
- విద్యార్థులకు కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ



ఏలూరు(చైతన్యరథం): విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి ప్రశం సించారు. నగరంలోని ఆర్‌ఆర్‌పేట ఈదర సుబ్బమ్మదేవి నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ – ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో "చిన్నారి నేత్రాలు – సంరక్షణ" సేవా కార్యక్రమం జరిగింది. ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి కొలుసు పార్ధసారథి, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కంటి పరీక్షలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో మంత్రి మాట్లాడుతూ పిల్లల్లో దృష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్ల వాడకం ఎక్కువైందని, ఇంట్లో చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని, దీనివల్ల వారిలో దృష్టి దోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వారి ఆరోగ్య పరిరక్షణ తల్లితండ్రులు బాధ్యతన్నారు. కూటమి ప్రభు త్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమిం చిందన్నారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత పెంచేం దుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితి, అవసరాలు, తెలుసుకుని వాటిని కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, గార్డెనింగ్, పరిసరాల పరిశుభ్రత వంటి పాఠ్యేతర అంశాలపైనా ఆసక్తి కలిగించాలని సూచించారు.

### విద్యార్థుల సంరక్షణ స్ఫూర్తిదాయకం

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం ఎంతోస్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మిగతా జిల్లాలకు ఇటువంటి సదస్సులు నిర్వహించడానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ నిర్ణయంతీసుకోవడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు, సేవా సంస్థలు కార్యక్రమాలు జతకలిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూలమార్పులుచేపట్టారని అన్నారు. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, అవసరమైన వారికి కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో గాంధీ, అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు, ఈదర సుబ్బమ్మదేవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో–ఆప్షన్ సభ్యులు పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్ది బోయిన వాణి శివప్రసాద్, యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్యనిపుణులు ఏ.యస్.రామ్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఏలూరు టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించాలి



- వికసిత్ భారత్‌లో పునరంకితం కావాలి
- వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్
- స్వదేశీ నినాదం, ఆత్మ నిర్భర్‌పై అవగాహన

అనంతపురం(చైతన్యరథం): ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులు దేశీయంగా తయారు చేయడానికి ప్రోత్సహించాలని, వికసిత్ భారత్ సాధనలో పునరంకితం కావాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం అనంత పురం కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో "ఆత్మనిర్భర్ భారత్" అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. "ఆత్మనిర్భర్ భారత్‌కు స్వదేశీ, స్వభాషా, స్వభూష" మూడు స్తంభాలు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఈ మూడు అంశాల ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరా రు. తల్లి భాషపై గర్వం కలిగి ఉండాలని, మన సంస్కృతి, వార సత్వాన్ని విలువైనదిగా భావించాలని సూచించారు. భారతదేశం చారిత్రాత్మకంగా స్వయం సమృద్ధి కలిగిన దేశమని, ప్రపంచంలో అతిపెద్ద ఎగుమతిదారుగా నేడు నిలిచిందని తెలిపారు. అయితే వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన తర్వాత మనం దిగుమతులపై ఆధారపడే పరిస్థితికి చేరామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత భారత్ ప్రపంచంలోని మూడవ అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదుగుతుందన్నారు. కొవిడ్ సమయంలో భారతదేశం తన అసలైన సామర్థ్యాన్ని ప్రపం చానికి చూపిందని పేర్కొన్నారు. మాస్కులు, టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్ తయారు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 100కు పైగా దేశాలకు అందులో అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశంకి కూడా వ్యాక్సిన్ పంపినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్‌ను కేవలం సిద్ధాంతంగా కాక ఆచరణలో చూపించారని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా కేంద్ర ప్రభు త్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేసిందని, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల చేసిన ప్రకటన దీనికి నిదర్శనమన్నారు. స్వదేశీ నినాదం, ఆత్మ నిర్భర్ భారత్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి, అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఏ దేశమైన ప్రగతి సాధించాలంటే ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడకుండా స్వదేశీయంగా మనమే తయారు చేసుకున్న ఉత్పత్తులను, టెక్నాలజీ, ఆవిష్కరణలు చేయగలిగితే మన స్వదేశీ అవసరాలు తీరడమే కాకుండా ఎగుమతులను కూడా మనం చేసే అవకాశం ఉంటుం దన్నారు. తద్వారా దేశ సంపద పెరుగుతుంది, సుస్థిర ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుతో పాటు సంపద సృష్టి జరుగుతుందని వివరిం చారు. సంపద సృష్టి జరిగితే మౌలిక సదుపాయాల కల్పన, తద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు, పరిశ్రమలు వచ్చే అవకాశాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగం లేని భారతావని సాధ్యమవుతుందని, పేదరికం నిర్మూలన జరుగు తుందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా మోదీ చేపట్టిన సంస్కరణలను వివరించారు.

### స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ.కోరి మాట్లాడు తూ 2047 నాటికి భారత్‌ను పూర్తిగా స్వయం సమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధానకు విశ్వ విద్యాలయ కొత్త క్యాంపస్ వర్చువల్ ప్రారంభోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యా మంత్రిత్వశాఖ డైరెక్టర్లు ప్రథమ దశ నిర్మాణం–అకడమిక్, హాస్టల్, పరిపాలనా భవనాల వేగవంతమైన పూర్తి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. డీన్ రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) ఆచార్య సి.షీలారెడ్డి మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌ను అభివృద్ధి భారత్‌గా మార్చే మార్గమని అన్నారు. కార్యక్రమం ముగింపులో డీన్ (విద్యార్థుల సంక్షేమం) ప్రొఫెసర్ జి.రాంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి పేర్కొన్న మూడు స్తంభాలకు మరో స్తంభాన్ని జోడిస్తూ "స్వాభిమానమే ఆత్మనిర్భర్ భారత్‌కు నాలుగవ స్తంభం" అని పేర్కొన్నారు. అనం తరం మంత్రి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నందలి డేటా సెంటర్ తదితర విభాగాలను సందర్శించారు.

## తేడాగా జగన్‌రెడ్డి మానసిక స్థితి

- వెంటనే చికిత్స చేయించాలి
- టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): జగన్ రెడ్డి మానసిక స్థితిలో ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో శనివారం ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డికి వెంటనే చికిత్స చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసిన జగన్ ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు.



దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్‌మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు..ప్రపంచంలోనే ఉండరేమో. పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట మాట్లాడే వారిని చూశాం కానీ...ఇలా ప్రెస్‌మీట్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్‌లో మాత్రం రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు...కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు..పక్క రోజు అది తాను తెచ్చిందేనంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్. తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు..కనీసం భారతమ్మ అయినా ఆస్పత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని సోమిరెడ్డి సలహా ఇచ్చారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## క్రీడాకారులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉండాలి : ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం (చైతన్యరథం): క్రీడాకారుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం గోపాలపట్నంలోని ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అండర్- 14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉండాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులు తయారవుతారన్నారు. గెలుపోటములను ఒకేలా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్కుమార్, ఎంఈవో సోమేశ్వరరావు, కోచ్లు పాల్గొన్నారు.



## తాడేపల్లి ప్యాలస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా

రాజాం (చైతన్యరథం): తాడేపల్లి ప్యాలస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా నడుస్తుందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆరోపించారు. రాజాంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారన్నారు. గత ఐదేళ్లు సరఫరా చేసిన జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగుళూరు, అమెరికా ల్యాబ్‌లు స్పష్టం చేశాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో జంగారెడ్డిగూ డెంలోనే కల్తీ సారా తాగి 27 మంది ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టమైనా చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురవాన నారాయణరావు, వంగా వెంకటరావు వల్లూరు గణేష్ పాల్గొన్నారు.

## అత్యున్నత విద్యాబోధనే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రాష్ట్రంలో విద్యార్థులందరికీ అత్యున్నత విద్యా బోధనను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. వేణుగోపాలపురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో రూ.745.68 లక్షలతో నిర్మించనున్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ భవన సముదాయానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీనిలో అత్యున్నత విద్యాశిక్షణను అందించేందుకు భారీ ఆడిటోరియం, సెమినార్ హాల్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలను నిర్మించనున్నారు. అదే విధంగా రూ.65.25లక్షలతో నిర్మించిన నాలుగు తరగతి గదులను, రూ.61.10లక్షలతో నిర్మించిన ప్రహరీని మంత్రి ప్రారంభించారు. ఏడాది కాలంలోనే ఈ భవనాలను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలులో గంజాయి రవాణా... 140 కిలోలు స్వాధీనం

సామర్లకోట (చైతన్యరథం): కాకినాడ జిల్లా సామర్లకోట మీదుగా యశ్వంత్ పూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలులో పెద్దఎత్తున గంజాయి రవాణా చేస్తున్నారన్న గత శుక్రవారం రాత్రి 10 గంటలకు వచ్చిన సమాచారంతో సామర్ల కోట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా రైలులో తనిఖీలు నిర్వహించారు. ఎస్-1 బోగీ నుంచి ఎస్-6 బోగీల వరకూ సీట్ల కింద తనిఖీలు నిర్వహించగా 140 కిలోల పరిమాణంలో 15 బాక్స్‌లుగా ప్యాక్ చేసి గంజాయి రవాణా చేస్తున్నట్టు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆయా సీట్ల వద్ద ఉన్న ప్రయాణికులను ఆరా తీయగా తమకేమీ సంబంధం లేనట్టు చెప్పారని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని రైలు నుంచి కిందికి దింపి రైల్వే పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.7 లక్షల మేర ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి రవాణా చేస్తున్న వారెవ్వరూ పట్టుబడకపోవడం గమనార్హం.




## పాడి రైతుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): పాడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. తూలుగు సచివాలయం వద్ద పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధి నిర్ధారణ శిబిరం, మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాడి రైతులకు రాయితీలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేలు జాతి పాడి ఆవు లను పెంచడం ద్వారా అధిక పాల ఉత్పత్తి చెంది రైతులు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం దూడల ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందించారు. కార్య క్రమంలో పశుసంవర్థకశాఖ జేడీ రాజగోపాల్, డీడీ గణపతిరావు, ఏడీ డాక్టర్ బాలకృష్ణ, సర్పంచ్ కొయ్యాన నాగభూషణరావు, మాజీ సర్పంచ్ జగదీష్, తూలుగు పీఏసీ ఎస్ చైర్‌పర్సన్ కొయ్యాన శేఖర్, పశు వైద్యాధికారి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు : మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): నకిలీ మద్యాన్ని విక్రయిస్తే ఉపేక్షించబోమని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం బస్టాండు సమీపంలో ఆర్ఆర్ వైన్ షాపును ఆయన పరిశీలించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక మద్యం విధానం తీసుకువచ్చి నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా అక్రమ మద్యం అమ్మకాలు అరికట్టేందుకు, నాణ్యతను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఎక్సైజ్ సురక్షయాప్‌ను రూపొందించిందని తెలిపారు. మద్యాన్ని కొనుగోలు చేసిన వారు బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తాము కొనుగోలు చేసిన మద్యం నకిలీదా, నాణ్యమైనదా తెలుసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం జేబ్రాండ్స్ మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాసిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందన్నారు. సురక్షయాప్ వినియోగంపై ప్రతీ గ్రామంలోను అవగాహన కల్పించాలని కోరారు. యాప్‌తో మద్యం ఎక్కడ, ఎప్పుడు, ఏ కంపెనీలో తయారయ్యిందో, రేటు కూడా తెలుసుకోవచ్చన్నారు. నకిలీ మద్యం తయారీ కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాస్, ఎస్ఐలు ఉన్నారు.

## వైసీపీ నేతల ద్వంద్వ వైఖరిపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఫైర్

**●నార్ల ఆడిటోరియం పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తాం**



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం కాలంలో "అభివృద్ధి ఏమీ చేయలేదు" ఎన్డీయే కూటమి ప్రభుత్వం కూడా అభివృద్ధి చేయకుండా అడ్డుకోవాలన్నదే లక్ష్యంగా వైసీపీ ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేసే పనులను అడ్డుకోవడమే వైసిపి విధానమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం గడిచిన ఐదేళ్లుగా పాడైపోయిన స్థితిలో ఉంది. వర్షం పడితే గోడలు కూడా చీలిపోతున్నాయి. దాదాపు ఆరు కోట్ల రూపాయలతో పూర్తి చేయాల్సిన పనిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కానీ మన కూటమి ప్రభుత్వం ఆ పనిని పూర్తి చేసి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. పీపీపీ విధానంపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన ఘనత వైసీపీదేనని గుంటూరులోని గాంధీ పార్క్, పీవీకే నాయుడు మార్కెట్ వంటి విలువైన ఆస్తులను బ్యాంకులకు ధారాదత్తం చేయడానికి యత్నించింది వైసీపీ కాదా? ఇప్పుడు అదే పార్టీ నేతలు పీపీపీ మోడల్‌పై విషం చిమ్మడం వారి మానసిక స్థితికి అద్దం పడుతోంది," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మేలు చేసే పనులను అడ్డుకోవడం వైసీపీకి అలవాటు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్తుంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు విజ్ఞులు, అంబటి రాంబాబు వంటి వ్యక్తులు చేసే చౌకబారు విమర్శలు చూసి నవ్వుకుంటున్నారని, నార్ల ఆడిటోరియం పనులు పూర్తి చేసి గుంటూరు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## జైత్రయాత్రలా సీఎం చంద్రబాబు UAE పర్యటన

**● ఏపీఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ హర్షం**



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈ పర్యటన, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన జైత్రయాత్రలా సాగిందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా రాష్ట్రాభివృద్ధే అజెండా.. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఓవైపు సీఎం చంద్రబాబు యూఏఈలో పెట్టుబడి వేట కొనసాగిస్తుంటే మరోవైపు ఆస్ట్రేలియాలో రాష్ట్రానికి పెట్టుబడుల జాతర తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారు. వీరు పడుతున్న శ్రమ వలనే నేడు విశాఖకు 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ ఏర్పాటుకు గూగుల్ ముందుకొచ్చిందన్నారు. వైసీపీ చేయలేని అభివృద్ధి, తీసుకురాలేనన్ని పెట్టుబడులు, పరిశ్రమలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ప్రజల ఆశయాల సాధన కోసం, ఉద్యోగ సృష్టి కోసం, రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం ప్రతీ రోజూ కృషి చేస్తోందన్నారు. కానీ ప్రజలకు మంచి జరగడం ఇష్టం లేని వైసీపీ.. ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ను భారత్లోనే కాదు ప్రపంచ పెట్టుబడుల గమ్యంగా మార్చడమే లక్ష్యంగా సీఎం యూఏఈ పర్యటన సాగిందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనువైన వాతావరణాన్ని వివరించి ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దుబాయ్, అబుదాబీ వంటి దేశాల్లో పర్యటించి రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, హౌసింగ్ రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై అనేక కంపెనీల ప్రతినిధులతో చర్చించారు. షరఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, బుర్జీల్ హోల్డింగ్స్, మస్దార్, అగియా, లులూ, ఏడీఎన్‌ఓసీ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో లాజిస్టిక్స్, ఆరోగ్యరంగం, షిప్పిబిల్డింగ్, మైనింగ్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై మాట్లాడారు. వైఎస్సీపీ చేయలేని అభివృద్ధిని, వారు కోల్పోయిన పెట్టుబడులను కూటమి ప్రభుత్వం తిరిగి తెస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ గర్వంగా "స్వర్ణాంధ్ర"గా తీర్చిదిద్దుతామన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్టు



అనకాపల్లి (చైతన్యరథం): ప్యాకెట్ల రూపంలో గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అనకాపల్లి పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అనకాపల్లిలోని ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి 10 కేజీల గంజాయిని కొనుగోలు చేసిన నిందితులు.. బ్యాగులో పెట్టుకొని రవాణా చేస్తుండగా పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డారు. ఇద్దరు నిందితులు శంకర్, అరవిందున్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి వద్ద నుంచి పది కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)
చైతన్యరథం

# సంక్షేమాభివృద్ధికి కేంద్రంగా ఉమ్మడి కృష్ణా జిల్లా

**● అర్అండ్‌బీ అతిథి గృహంలో ఉమ్మడి కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా జిల్లాను సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కేంద్రంగా మార్చేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి నాయకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమన్వయ సమావేశం శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలురూపొందించుకుని భవిష్యత్ కార్యాచరణపై చర్చించటం జరిగింది. ఉమ్మడి కృష్ణా జిల్లాల అభివృద్ధే కూటమి నాయకుల ప్రథమ లక్ష్యంగా ముందువెళ్లాలని నిర్ణయించారు. ప్రతి నెలా జిల్లాలోని ఎమ్మెల్యేలందరం సమావేశమై జిల్లాలో చేయాల్సిన అభివృద్ధి గురించి, సమస్యల గురించి చర్చించుకుని వాటిని ముఖ్యమంత్రి వద్దకు, ఉప ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కరించుకుంటాం. కూటమి నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లడం వలనే 16 సీట్లు గెలుచుకున్నామని,. అదే స్ఫూర్తితో జిల్లాను కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, వసంత కృష్ణ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం రాజగోపాల్, కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ ముందు చూపుతో కేంద్రంగా చెరువులకు జలకళ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముందు చూపుతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్‌లోని ఆయకట్టు చెరువులు ముందుగానే సాగర్ వరద జలాలతో నిండి జలకళ వచ్చిందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ చిట్టచివరి ప్రాంతమైన వేంపాడు మేజరుకు సాగర్ వరద జలాలు చేరుకున్న నేపథ్యంలో శనివారం ఉదయం బాపులపాడు మండలం, కొత్తపల్లి గ్రామంలోని వేంపాడు మేజర్ 39 కి.మీ. దగ్గర నుంచి పొట్లకాయకుంట చెరువుకు విడుదల అవుతున్న సాగర్ వరద జలాలను మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ, బిళ్ళనపల్లి నీటి సంఘం అధ్యక్షులు కాకుమాను గోపి, బాపులపాడు మండలం టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కొత్తపల్లి గ్రామ టి.డి.పి. అధ్యక్షులు వల్లూరుపల్లి నానిలతో కలిసి పరిశీలించి సాగర్ జలాలకు పూలుజల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వలన నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 290 కి.మీ. ప్రయాణించి ఎన్నో అవరోధాలను దాటి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ వరద జలాలు వస్తున్నాయని, ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టులోని అన్ని చెరువులకు నింపుకోవటానికి ఆయకట్టుదారులు సహకరించాలని, భూగర్భ జలాలు పెంపొందించుకోవటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీఎస్ఆర్టీసీ బస్సులో పొగలు... తప్పిన ప్రమాదం




నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏపీఎస్ఆర్టీసీ బస్సులో పొగలు రావడం కలకలం రేపింది. విజయవాడ నుంచి కోదాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు నందిగామ హైవే వద్దకు రాగానే బస్సు ఇంజిన్లో ఒక్కసారిగా పొగలు వచ్చాయి. గమనించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి రహదారిపై బస్సును నిలిపివేసి 15 మంది ప్రయాణికులను కిందకు దించారు. మరో బస్సులో వారిని కోదాడకు పంపించారు. ఇంజిన్లో ఇంధనం లీక్ అవ్వడం వల్ల పొగలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపారు.

# గుండె గుండెకూ ఆరోగ్య భద్రత... నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**●15 మందికి రూ.32 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): గుండె గుండెకూ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... అనుకోని అనారోగ్యం కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తున్నప్పుడు మేమున్నానంటూ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం ఏడాది కాలంలోనే సుమారు రూ.5 కోట్లకుపై సీఎం రిలీఫ్ ఫండ్ నిధులతో ప్రజారోగ్యాన్ని కాపాడామని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ తీసుకొచ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో జీజీహెచ్ ను సర్వనాశనం చేశారని, ఇప్పుడు కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ ప్రజల కోసం పని చేస్తున్నానని తెలిపారు. అనారోగ్యానికి గురైన వారు అధైర్యపడొద్దని, ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకూరి శ్రీనివాస్, జాగార్లమూడి శ్రీనివాస్, మహంకాళి నరసింహారావు, వంగర ఏడుకొండలు, ఐలా శ్రీను, శ్రీను నాయక్, బ్రహ్మసాని శ్రీనివాస్, చిన్న బుజ్జి, బాజీ తదితరులు త

# గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగు చర్యలు చేపట్టాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యం క్షరించకుండా మెరుగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జిబి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ... కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో ప్రజల మౌలిక వసతులు కల్పించుటకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలని, ఎవరైనా నిధులు దుర్వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పేదరిక నిర్మూలనలో భాగంగా -4 పథకం ద్వారా అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించి వారిని దత్తత తీసుకుని మార్గదర్శకాలను ఎంపిక చేయాలని చీఫ్ విప్ జీవి ఆదేశించారు. స్థలం ఉండి సొంత ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి పంచాయతీల్లో పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని ఎంపీడీవోలకు సూచించారు. సమావేశంలో బొల్లాపల్లి, ఈపూరు, వినుకొండ, శావల్యాపురం, నూజెండ్ల మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# నవంబర్ 5 లోపు గ్రామీణ లబ్ధిదారుల్ని గుర్తించాలి

**● గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను తుదిగడువులోపు చేపట్టండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న బృహత్తర లక్ష్యం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని, ఇళ్ల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధుల్ని దారిమళ్లించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై)లో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన గృహాలపై శనివారం ఆయన గృహనిర్మాణ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పీఎం.ఏ.వై పథకంలో భాగంగా అర్బన్ పరిధిలో మంజూరైన 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికీ ఇళ్లులేని కుటుంబాలు ఎన్ని.. ఇంకా ఎన్నిఇళ్లు అవసరమవుతాయి.. గతంలో ఇళ్లు నిర్మించుకొని నివాసముండని కుటుంబాల వివరాలు సేకరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం పట్టణాల్లో ఇళ్లు కట్టుకునే వారికి రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.80లక్షలు చెల్లిస్తోందన్నారు. పీఎం.ఏ.వై బీ.ఎల్.సీ 2.0 లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహా లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిందని, అర్హుల వివరాల్ని ఈ యాప్ లో నమోదు చేయడం తప్పని సరి అని ప్రత్తిపాటి తెలిపారు. అర్బన్, రూరల్ పరిధిలో ఇళ్లు లేనివారు సచివాలయాల్లోని గృహనిర్మాణ శాఖ ఇంజనీర్ అసిస్టెంట్లను కలిసి తమ వివరా లు అందించాలన్నారు. పూర్తి సమాచారంపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం అర్హులకు కేంద్రపథకంలో ఇళ్లు మంజూరవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీఎం.ఏ.వై కింద ఇళ్లు నిర్మించాలను కునే వారు తమవివరాలను తుదిగడువు నవంబర్ 5 లోపే నమోదుచేసుకోవాలని, అధికారులు, సిబ్బందిని కలిసి పూర్తి వివరాలు అందించాలన్నారు. అలానే గృహనిర్మాణ సిబ్బంది.. సచివాలయ సిబ్బంది అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**జగనన్న కాలనీలతో.. జనాలకు కన్నీళ్లు - వైసీపీ నేతలకు మేళ్లు**

వైసీపీ ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన జగనన్న కాలనీల నిర్మాణ పురోగతిపై ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించగా వారు పెదవి విరిచారు. నివాసానికి అనుకూలం కాని ప్రాంతాలను ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేశారని, దాంతో లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదన్నారు. జగనన్న కాలనీల ముసుగులో గత ప్రభుత్వం ప్రజలకు కన్నీళ్లు మిగిల్చిందని, భూముల కొనుగోలు..చదును.. మౌలిక వసతులు కల్పన..ఇళ్ల నిర్మాణం ముసుగులో దాదాపు రూ.2వేల కోట్లవరకు అవినీతి జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసయోగ్యం కాని భూముల్ని అధికధరకు కొని వైసీపీనేతలు భారీస్థాయిలో మేళ్లు పొందారన్నారు. పేదల కనీసఅవసరాలతో వ్యాపారం చేసిన గతపాలకుల అవినీతి వ్యవహారాలను కూటమిప్రభుత్వం తప్పక వెలికితీస్తుందని, ప్రజల సొమ్ము కాజేసినవారిని చట్టపరంగా శిక్షిస్తుందని స్పష్టంచేశారు. ఈ సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డిఇ కె. సాంబయ్య, ఏఈలు కె. విజయ్ కుమార్, బి. నరేంద్ర, షేక్ గౌస్ భాషా తదితరులున్నారు.

# శరవేగంగా పెన్నానది పొర్లుకట్ట నిర్మాణం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశం, వర్షంలో తడుస్తూనే పెన్నానది కరకట్ట పరిశీలన



కోవూరు, (చైతన్యరథం): వాతావరణ శాఖ తుపాను హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి వీలైనంతవరకూ ఆస్థి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారు పరస్పర సమన్వయంతో ప్రజను విపత్తు నుంచి రక్షణ కల్పించాలన్నారు. తుపాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర అత్యవసరాలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ గోపికృష్ణ ఎంపీడీఓ నాగేంద్ర బాబు, పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపారెడ్డి, ఇందగరాజు, సురేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్‌లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను విన్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకూ యూరియా సరఫరా

## ఏఎంసీ చైర్మన్‌తో కలిసి పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు యూరియా పంపిణీపై సమీక్ష సమావేశంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ, ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి రైతుకు అందచేస్తున్నారన్నారు. అగ్రికల్చర్ అధికారుల అంచనా మేరకు ఈ సీజన్ సాగుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం రైతులకు 2670 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమయిందన్నారు. ఇప్పటికే 490 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకూ ఎకరాకు 3 బస్తాల యూరియా అందిస్తామన్నారు. రైతులు అందరూ కూడా వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను మేరకు పంటకు కావలసినంత యూరియాను పరిమితంగా వాడాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాపూర్ శేఖర్, పిఎసిఎస్‌ల చైర్మన్లు పముజుల ప్రదీప్, చింతా ప్రభాకర్ రెడ్డి, గంగి జయరామిరెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, బైనబోయిన సుధాకర్ యాదవ్, అజయ్ కుమార్ రెడ్డి, ఎ.ఎం.సి. డైరెక్టర్లు సాయి లక్ష్మణ్, కాకుపల్లి శివకుమార్, సురేష్, భీమతాటి సుధాకర్, గునుకుల విజయలక్ష్మి, శైలజ, ప్రసూన, ఏడీఏ శ్రీదేవి, ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాసులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమోహన్, సీఈఓ లు, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# రూ.4.60 కోట్లు దాటిన సీఎం సహాయనిధి పంపిణీ

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి వెల్లడి

వేదాయపాళెం, (చైతన్యరథం): నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 36 మందికి రూ. 44.40 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ప్రతి పది పదిహేను రోజులకు పలువురికి చెక్కులు తెచ్చి ఇస్తూనే ఉన్నామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 4.60 కోట్లకు పైగా ఆర్థికసాయం మంజూరు చేయించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చినా ఆమోదించి ఆర్థికసాయం చేయడంలో ముందున్న సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం కల్తీ పాపం వైసీపీ ముఠాదే

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో తర్లుపాడు రోడ్డులో ఉన్న రాయల్ వైన్స్ దగ్గర



తెలుగుదేశం నాయకులు, ఎక్సైజ్ అధికారులు ఇటీవల వైసీపీ నాయకులు మద్యంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లోనే కల్తీ మద్యంతో వందలాదిమంది ప్రాణాలను బలి తీసుకున్నారని లక్షలాదిమంది అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా చితికిపోయారన్నారు. ఇటీవల మాజీ మంత్రి జోగి రమేష్, అద్దేపల్లి జనార్దన్ రావు ఆఫ్రికా నుండి కల్తీ మద్యం ఫార్ములాను తెచ్చి మద్యం తయారు చేసి ప్రజల్లోకి వదిలినట్లు అద్దేపల్లి జనార్దన్ రావు ఇటీవల పోలీస్ ఎంక్వయిరీలో అంగీకరించారని వీరికి తాడేపల్లి ప్యాలెస్ తో సంబంధాలు ఉన్నాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నాణమైన మద్యం అందిస్తున్నామని అన్నారు. ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %ఖజూ వఈఎఆంవ ంబతీఖనంష్ఖు ఖజూజూ% ప్రవేశ పెట్టిందని దీని ద్వారా వినియోగదారులు బాటిల్ స్కాన్ చేసి మద్యం యొక్క క్వాలిటీ తెలుసుకోవచ్చు నని అన్నారు. రాష్ట్రంలో కానీ మన నియోజకవర్గంలో కానీ ఎక్కడ మద్యం కల్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.




పెద్దారవీడు మండలం, పెద్దరవీడు గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఈ మూడు రోజులు కీలకం... అప్రమత్తంగా ఉండండి

## మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపు

నెల్లూరు, (చైతన్యరథం): రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోమశిల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రానున్న క్రమంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు శనివారం నెల్లూరులోని బోడిగాడితోట సమీపంలో ఉన్న నివాసాలను టీడీపీ శ్రేణులు పరిశీలించారు. ఆ ప్రాంతంలో పలు నివాసాల్లోకి పెన్నా నది వరద నీరు వచ్చి ఉండడం గమనించి వారు మంత్రికి తెలియజేశారు. వెంటనే వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి శ్రేణులు తరలించారు. పునరావాస కేంద్రంలో బస ఉంటున్న వారిని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ పరామర్శించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితులు ఉండేందుకు వసతులు ఏర్పాటు చేయడంతో పాటు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టెలి కాన్ఫరెన్స్‌లో టీడీపీ శ్రేణులతో అధికారులతో మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజులు కీలకమని, భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సోమశిల జలాశయం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ ప్రజలకి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అటు అధికారులకు, ఇటు టీడీపీ శ్రేణులకు సూచించారు.

# అండగా ఉంటాం, పరిశ్రమలు పెట్టండి

## ఔత్సాహిక యువతకు మంత్రి సవిత పిలుపు, వైసీపీవి చీప్ రాజకీయాలని విమర్శ



పెనుకొండ, (చైతన్యరథం): ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని, యువత తమ సొంతూర్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్ సవిత తెలిపారు. పెనుకొండ మండలం బొక్స%శీ%పల్లి గ్రామం సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులో రూ.7 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి సవిత శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లడానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దేశ విదేశాలకు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. ఇందుకు ఉదాహరణ విశాఖలో రూ.లక్షా 33 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందమేనన్నారు. కేవలం పెద్ద పరిశ్రమల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సైతం ప్రోత్సాహిస్తున్నారన్నారు. యువత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సకాలంలో అనుమతులిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తోందన్నారు. పెనుకొండలో 68 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి విడతగా 20 ఎకరాల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయల కల్పనకు రూ.7 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 21 రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులో పెట్టుబడిదారులకు ప్రభుత్వం భూములు కేటాయిస్తుందన్నారు. తమకు కేటాయించిన స్థలాల్లో రెండేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో పారిశ్రామికీకరణతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీవి చీప్ రాజకీయాలు

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, చేయని మంచిని చేసినట్లు చెప్పుకోడానికి వైసీపీ నాయకులు చీప్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కియా పరిశ్రమను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు అని, ఈ విషయం ప్రపంచానికి తెలుసని, కాని, వైసీపీ నాయకుల మాత్రం తామే తీసుకొచ్చామని డబ్బా కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖలో ఏర్పాటు కాబోతున్న గూగుల్ డేటా సెంటర్ ను తామే తీసుకొచ్చినట్లు జగన్, వైసీపీ నాయకులు నిసిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. వారెన్ని అబద్ధాలు ఆడినా, వాస్తవాలు ప్రజలకు, ప్రపంచానికి తెలుసని మంత్రి సవిత తెలిపారు.



# పొజిషన్ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వండి

## హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

రాప్తాడు, (చైతన్యరథం): స్వంత స్థలము కలిగివుండి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దీనిపై తహసీల్దార్లు వేగంగా స్పందించాలని ఆమె ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గృహ నిర్మాణ శాఖ పి.డిలు, ఈ.ఈలు డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన బీఎల్సీ హౌసింగ్ కార్యక్రమం, ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే , 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తైనవి, ఇంకా పనులు జరుగుతున్నవి.. అసలు ఇళ్లే నిర్మించుకోని వారు ఎంత మంది ఉన్నారు వంటి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుతం హౌసింగ్ విభాగంలో సర్వే జరుగుతున్న విషయంపై ప్రధానంగా చర్చించారు. ఇందులో తహసీల్దార్ల నుంచి పొజిషన్ సర్టిఫికెట్ ఆలస్యమవుతోందని కొందరు అధికారులు చెప్పారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. ఆన్ లైన్ లో సర్టిఫికెట్ త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. సర్వే విషయంలో సచివాలయ సిబ్బంది వేగంగా పని చేసేలా ఎంపీడీఓలు, రెవెన్యూ, హౌసింగ్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నవంబర్ 5వ తేదీ లోగా సర్వే పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకున్నా.. ఇప్పటి వరకు ఇళ్లు నిర్మించుకోని వారి వివరాల గురించి ఆరా తీశారు. ఈ పట్టాలు రద్దైతే కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉంటుందని..ఈ అంశంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇళ్ల నిర్మాణాలకు రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తున్నారని.. ఇది ఏమాత్రం సరిపోవడం లేదన్న అభిప్రాయం లబ్ధిదారుల్లో ఉందన్నారు. ఈ మొత్తాన్ని పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకము క్రింద అర్హులైన లబ్దిదారులు ఆవాస్ ప్లస్ 2024 మొబైల్ యాప్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై తగిన ప్రచారం జరగాలన్నారు. ఆ దిశగా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.

# బాలకృష్ణ మందు తాగడం అందులో షోడా కలిపే జగన్‌కే తెలుసు



చిత్తూరు, (చైతన్యరథం): లండన్ నుండి సరాసరి తాడేపల్లి ప్యాలెస్ కొచ్చి మద్యం మత్తులో ప్రెస్ మీట్ పెట్టి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ, స్పీకర్ పైన అవాకులు చవాకులు మాట్లాడిపోయాడని టీడీపీ నేతలు మండిపడ్డారు. ముఖ్యంగా తమ పార్టీ ఎమ్మెల్యే బాలకృష్ణ మద్యం సేవించి అసెంబ్లీకి వచ్చారని, నోటికి వచ్చినట్టు మాట్లాడటం అతని పైశాచికత్వానికి నిదర్శనమన్నారు. బాలకృష్ణ మద్యం తాగుతున్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏమైనా సోడా కలిపారా? అని ప్రశ్నించారు. సాక్షాత్తు స్పీకర్ వ్యవస్థని కించపరిచే విధంగా స్పీకర్ కి బుద్ధుందా? అని ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాటల తీరు చూస్తే జగన్ మద్యం మత్తులో మాట్లాడుతున్నట్టు అనిపించిందన్నారు. రాష్ట్రానికి 15 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడుకు న సిగ్గు... న లజ్జ మాట్లాడుతున్నాడు.... జగన్ తన తల్లిని చెల్లిని కూడా ఇంటి నుండి తరిమేసిని వ్యక్తి సిగ్గు లజ్జ గురించి మాట్లాడుతా ఉండడం దురదృష్టకరమన్నారు. ఈసారి నోటికి వచ్చినట్లు మాట్లాడితే జగన్మోహన్ రెడ్డికి తగిన విధంగా గుణపాఠం చెప్తామని టీడీపీ నాయకులు హెచ్చరించారు. తక్షణం స్పీకర్ జగన్మోహన్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. టీటీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి , చిత్తూరు వాణిజ్య విభాగం చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గోపాల్, బీసీ సెల్ పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు ధరణి ప్రకాష్, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్, చిత్తూరు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ జయప్రదం చేయాలి

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణం, బేగార్లపల్లిలో బీఆర్ అంబేద్కర్, బాబూజగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణల కార్యక్రమాన్ని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మడకశిర ప్రజలు జయప్రదం చేయాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు పిలుపునిచ్చారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈనెల 27న బేగార్లపల్లిలో నిర్వహించాల్సిన అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాట్లపై ఎమ్మెల్యే చర్చించారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కోరారు.



# చేతగాని ప్రకాశ్ రెడ్డి తగవులు పెడుతున్నాడు

## ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఎద్దేవా

ధర్మవరం, (చైతన్యరథం): పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని.. ఇది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వైపు నుంచి ఇస్తున్న మాట అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డులోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అసలు ఇక్కడ భూసమస్య గురించి తన వద్ద కూడా సరైన సమాచారం లేదని.. అధికారులతో రెండు రోజుల పాటు మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానన్నారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. భూమి మాది అంటున్న వారు, బాధితులు ఇరు పక్షాల వారు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. ఇటీవల ప్రకాష్ రెడ్డిని ఇన్‌ఛార్జిగా కూడా తొలగిస్తారన్న ప్రచారం జరుగుతోందని.. అందుకే లేని వివాదాన్ని సృష్టించి.. జగన్ రెడ్డి దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్ రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.. వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ పిలుపునిచ్చారు. విద్యారణ్య నగర్‌లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. అయితే ఆరోజు కూడా ప్రకాష్ రెడ్డి ఇలానే అడ్డం పడ్డారన్నారు. పైగా తాను ఇందులో డబ్బు తీసుకున్నట్టు ప్రచారం చేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు. ఇక్కడ బాధితులు ఆయన వద్దకు వెళ్తే.. భూమి నాకు రిజిస్టర్ చేయండి.. నేను చూసుకుంటా అని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. వారు బయట భూమి సెటిల్ చేసుకుంటామంటే.. కోర్టుకు వెళ్లమని ప్రోత్సహించారన్నారు. అక్కడ చివరకు ఇళ్లు కూల్చే వరకు వివాదాన్ని తీసుకెళ్లారన్నారు. ఇళ్ల కూల్చివేతను అడ్డుకునేందుకు తాము అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశామన్నారు. అప్పుడు కలెక్టర్, ఆర్డీఓతో పాటు అందరి అధికారులతో మాట్లాడమన్నారు. కానీ కోర్టు ఆదేశాలు ఉండటంతో కొన్ని ఇళ్లు కూల్చేవేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఈ విషయంలో అందర్నీ తప్పుదోవ పట్టించారన్నారు. వివాదాన్ని సృష్టించేది ప్రకాష్ రెడ్డే.. ఆతర్వాత దాన్ని నేనే పరిష్కరిస్తానంటూ భ్రమ కల్పించేది ఆయనేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇక్కడ కాలనీలకు నీరు ఇస్తున్నామని.. రోడ్లు వేయిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని పక్కదోవ పట్టించడానికే ప్రకాష్ రెడ్డి ఇలాంటివి తెరపైకి తెస్తున్నారన్నారు.అసలు ఈ వివాదం గురించి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని శ్రీరామ్ అన్నారు. ఇందులో తన పేరు లాగితే.. నేను ఇలా బయటకొచ్చి మాట్లాడుతానని.. అందుకే తన సోదరుడు సిద్దార్థ మీద నిందలు వేశారన్నారు.



## ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ ఆగడాలు ఆపాల్సిందే

**ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని డిమాండ్**

ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్‌కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.

## పాస్‌పోర్టులో ఇంటిపేరు లేదని విమానం ఎక్కనివ్వలేదు

**భారీ జరిమానాతో తిక్కకుదిర్చిన కోర్టు**

పాస్‌పోర్టులో ఇంటిపేరు లేకపోవడంతో ఒక ప్రయాణికుడిని విమానంలోకి అనుమతించలేదు. తాను సమావేశానికి హాజరుకావాల్సి ఉందన్నా అంతకుముందు ఆ పేరుతో తనకేం సమస్య కాలేదన్నా వినలేదు. దాంతో అతడు న్యాయపోరాటం చేసి విజయం సాధించారు. చెన్నైలోని వినియోగదారుల కమిషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది అయిన నిజాముద్దీన్ చేసిన ఫిర్యాదు ప్రకారం ఫిబ్రవరి 8వ తేదీ 2023లో ఒక సమావేశం నిమిత్తం గల్ఫ్ ఎయిర్‌పోర్టులో మాస్కో నుంచి దుబాయ్ వెళ్లేందుకు తాను ఏర్పాట్లు చేసుకున్నట్లు వెల్లడించారు. అయితే తన పాస్‌పోర్టులో ఇంటిపేరు లేకుండా సింగిల్ నేమ్ ఉందని మాస్కో ఎయిర్పోర్టులో గల్ఫ్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది బోర్డింగ్ నిరాకరించారని పేర్కొన్నారు. దుబాయ్‌లో సమావేశం గురించి తాను వెల్లడించినా వారు పట్టించుకోలేదని, గంటన్నర పాటు వేచిచూసేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం వల్ల గమ్యస్థానం చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యానని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేపేరుతో భారత్ నుంచి మాస్కో ప్రయాణానికి తనకు అనుమతి లభించిందని, మాస్కో పాస్‌పోర్టులో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితి ఎదురైందని వెల్లడించింది. ఈ కేసులో ఎయిర్లైన్స్ సిబ్బంది. నిబంధనలను పాటించలేదని వినియోగదారుల కమిషన్ గుర్తించింది. నిజాముద్దీన్‌కు పరిహారం చెల్లించాలని గల్ఫ్ ఎయిర్లైన్స్‌ను తాజాగా ఆదేశించింది. టికెట్ ఖర్చు, సేవల్లో లోపం, ఆర్థికనష్టంతోపాటు ఆయన అనుభవించిన మానసిక వేదనకు పరిహారంగా రూ.14 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. ప్రయాణ తేదీ నుంచి 9 శాతం వడ్డీతో ఆ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది.

# చొరబాటుదారులను స్వదేశాలకు తరలిస్తాం

**బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు శనివారం పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బీహార్లో జంగల్రాజ్ (ఆటవిక పాలన) తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు..



"చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించనివ్వండి. ఏం చేసినా, వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నితీశ్ కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యదేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు..

### బిహారు నిర్మిస్తాం: తేజస్వీ యాదవ్

కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బీహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బీహార్ను నంబర్ వన్‌గా మార్చేందుకు పెట్టుబడులు తీసుకురావడం. విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

# ఆదానీ కోసం ఎల్జైసీ పొదుపును చిదిమేసిన కేంద్రం

**ఏఐసీసీ సంచలన ఆరోపణ**

కేంద్ర ప్రభుత్వం 30 కోట్ల మంది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పాలసీదారుల సేవింగ్స్‌ను దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆదానీ, గ్రూప్‌నకు ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్య పౌరుల జీవితకాల సేవింగ్స్ ను కేంద్రం 'దుర్వినియోగం చేసిందని మండిపడింది. ఎల్ఐసీతో ఆదానీ గ్రూప్ బలవంతంగా పెట్టుబడులు పెట్టించారని ఆరోపిస్తూ, దీనిపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం లేదా ఆదానీ గ్రూప్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. "30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల పొదుపు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అదానీ గ్రూప్లో పెట్టుబడులుగా పెట్టింది.. ఎలా దుర్వినియోగం చేసిందనే విషయానికి సంబంధించిన పలు విషయాలు ఇప్పుడే వెలుగులోకి వచ్చాయి. 2025 మేలో వివిధ ఆదానీ గ్రూప్ కంపెనీలలో సుమారు రూ.30 వేలకోట్ల ఎల్జైసీ నిధులను పెట్టుబడి పెట్టడానికి భారత అధికారులు ప్రతిపాదనను రూపొందించి, ముందుకు తీసుకెళ్లారని అంతర్గత పత్రాలు వెల్లడిస్తున్నాయి" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ ప్రైవేటు సంస్థను సమస్యల నుంచి బయట పడేసేందుకు ఎల్జైసీ నిధులను వినియోగించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ, నీతి అయోగ్‌కు ఏ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు.

2024 సెప్టెంబర్లో అమెరికాలో గౌతమ్ అదానీ, అతడి సహచరులు అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. ఆ కంపెనీ గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు అభియోగం మోపడంతో అమెరికాలో వారిపై కేసు నమోదైన విషయాన్ని జైరాం రమేశ్ గుర్తు చేశారు. ఆ సమయంలో కేవలం నాలుగు గంటల ట్రేడింగ్‌లో ఎల్జైసీ రూ.1850 కోట్ల నష్టాన్ని చవిచూసిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజాధనాన్ని వారి మిత్రులకు పంచడం వల్లే



అప్పట్లో ఈ సమస్య తలెత్తిందన్నారు. అదానీ గ్రూప్ ప్రయోజనం కోసమే విమానాశ్రయాలు ఓడరేవులు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ఆస్తులను కేంద్రం ప్రైవేటీకరించిందని ఆరోపించారు. అంతేకాకుండా విదేశాల్లో అదానీ గ్రూపునకు కాంట్రాక్టులు ఇప్పించడానికి దౌత్య వనరులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

# బళ్లారి చేరిన శబరిమల బంగారం చోరీ కథ

**దర్యాప్తు ముమ్మరం చేసిన కేరళ పోలీసులు**

శబరిమల ఆలయంలో బంగారు తాపడాల నుంచి వేరు చేసిన పసిడిని కర్ణాటకలోని ఓ వ్యాపారికి విక్రయించినట్లు ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేరళ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలోని కేరళ సీసీబీ పోలీసుల బృందం శుక్రవారం బళ్లారికి చేరుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. బళ్లారిలోని ఓ బంగారు దుకాణంలో, స్థానికంగా ఉన్న ఇతర ప్రాంతాల్లో కేరళ పోలీసులు విచారణ చేపడుతున్నారన్నారు. బళ్లారికి చెందిన వ్యాపారి నుంచి 400 గ్రాముల బంగారం, ఇతర బంగారు నాణేలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ ఇంట్లో జరిపిన సోదాల్లో రూ.2 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్‌లో ఈ బంగారు తాపడాల నుంచి పసిడిని వేరు చేసి.. పుత్తడిని బళ్లారికి చెందిన బంగారం వ్యాపారి గోవర్ధన్‌కు విక్రయించినట్లు ఉన్నికృష్ణన్ విచారణలో సిట్ అధికారులకు చెప్పారు. దీంతో గోవర్ధన్‌కు సిట్ అధికారులు సమన్లు జారీ చేశారు. ఉన్నికృష్ణన్ తనకు బంగారం విక్రయించడం నిజమేనని గోవర్ధన్ అంగీకరించాడు. అతడి వాంగ్మూలాన్ని రికార్డు చేసిన సిట్ అధికారులు.. ఉన్నికృష్ణన్‌ను తీసుకొని శుక్రవారం బెంగళూరు బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే కేరళ పోలీసులు బళ్లారిలో విచారణ చేపట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ 2004–2008 మధ్య శబరిమల ఆలయ పూజారికి సహాయకుడిగా పనిచేశాడు. అక్కడి ద్వారపాలకుల విగ్రహాలకు అమర్చిన రాగి రేకులకు 1998లో బంగారు తాపడం చేసిన విషయం తెలుసుకున్నాడు. కాలక్రమంలో బెంగళూరులో వ్యాపారిగా స్థిరపడిన ఉన్నికృష్ణన్ పొట్టి ఆలయ తాపడాల బంగారాన్ని తస్కరించడానికి ప్రణాళిక వేశాడు. బంగారు తాపడాలకు మెరుగులుదిద్దుతానని ప్రతిపాదించడంతో ఆలయ నిర్వాహకులు 2019లో ఆ పనిని అతడికి అప్పగించారు. తాపడాలను చెన్నైలోని ఓ సంస్థకు తీసుకెళ్లి వాటి నుంచి బంగారాన్ని తొలగించాడు. ఆ తర్వాత వాటిని తిరిగి అమర్చగా.. తాపడాలపై ఉన్న బంగారం బరువు తగ్గిన విషయం తాజాగా బయటపడింది.



# ఫొటోలతో వలసలకు చెక్

## యూఎస్ ఫెడరల్ రిజిస్టర్‌లో తాజా నిబంధన



వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర పౌరులు దేశం వీడే లేక దేశంలోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26నుంచి ఈ నిబంధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాలనుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక, 2021లోనే ఈ కొత్త నియంత్రణలు ప్రతిపాదించగా.. ఇప్పుడు పూర్తిస్థాయిలో సాంకేతికత ఉపయోగించి అక్రమవలసదారులకు చెక్ పెట్టనున్నారు. కాగా.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ జాతీయవాదాన్ని బలంగా వినిపిస్తోన్న ట్రంప్.. హెచ్-1బీ వీసాలకు సంబంధించి నిబంధనలు విధించారు. వాటి వార్షిక రుసుమును ఒకేసారి లక్ష డాలర్లకు పెంచేసి సంచలనం సృష్టించారు. అనంతరం పలు సవరణలు చేశారు. ఈ వీసా వ్యవస్థను సరిదిద్దడానికి, అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్ల ఫీజు నిర్ణయం తీసుకున్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# సర్ క్రీక్ వద్ద భారత్ 'త్రిశూల్'

## అప్రమత్తమైన పాకిస్థాన్

భారత త్రివిధ దళాలు ఉమ్మడిగా 'త్రిశూల్' విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ అప్రమత్తమైంది. తమ గగనతలంలో ఆంక్షలు విధిస్తూ విమానయాన సంస్థలకు నోటమ్ జారీ చేసింది. అక్టోబరు 30నుంచి నవంబరు 10 వరకు పాక్ సరిహద్దులోని సర్ క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు పెద్దఎత్తున విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాక్ తన కేంద్ర, దక్షిణ ప్రాంతంలో ఉన్న గగనతలంలోని వైమానిక మార్గాలను పరిమితం చేసింది. విశ్లేషకుడు డామియన్ సైమన్ దీనికి సంబంధించి ఒక ఉపగ్రహ చిత్రాన్ని పంచుకున్నారు. 28 వేల అడుగుల ఎత్తువరకు విన్యాసాలు చేసేందుకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా.. ఇంత పెద్ద కసరత్తు నిర్వహించడం గమనార్హం.

ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలు, స్వావలంబనను ప్రదర్శించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటుచేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇలాంటి విన్యాసాలు సాధారణ సన్నద్ధత చర్యలే అయినప్పటికీ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సరిహద్దును నిశితంగా గమనిస్తున్నామని చెప్పేందుకే పాక్ తాజాగా నోటమ్ జారీ చేసినట్టు తెలుస్తోంది. ఇక, సర్‌క్రీక్ ప్రాంతంలో దాయాది దేశం ఏదైనా వక్రబుద్ధి చూపిస్తే.. దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. సర్‌క్రీక్ అనేది గుజరాత్ తీరం వెంబడి ఉన్న సున్నితమైన వ్యూహాత్మక ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య వివాదాస్పదమైన ప్రాంతం కూడా. ఈ ప్రాంతంలో పాక్ తన సైనిక మౌలిక సదుపాయాలను ముమ్మరం చేసిందనే నిఘా నివేదికలు వెలువడిన తర్వాత రాజ్‌నాథ్‌నుంచి హెచ్చరికలు వచ్చాయి. పాక్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంలో భారత్ భారీ విన్యాసాలు చేయాలనుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# లేడీ వేషంలో లాడెన్ జంప్!

## పాక్‌కు పరారవ్వడం వెనుక కథ ఇదీ..

వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదుల దాడి అమెరికా చరిత్రలో అత్యంత విషాదకర ఘటనగా మిగిలిపోయింది. ఆ మారణ హోమం తర్వాత కీలక సూత్రధారి ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకునేందుకు అగ్రదేశం తీవ్ర ప్రయత్నాలు చేసింది. అమెరికా దళాలు లాడెన్ ఉన్న



ప్రాంతాన్ని చుట్టుముట్టినప్పుడు ఆడవేషంలో తప్పించుకున్నాడట. ఈ విషయాన్ని అమెరికా సీఐఏ మాజీ అధికారి జాన్ కిరియకౌ వెల్లడించారు. కిరియకౌ 15 ఏళ్లపాటు సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో విధులు నిర్వర్తించారు. యూఎస్ మిలిటరీలోకి అల్‌ఖైదా ఆపరేటివ్ ఒకరు చొరబడిన విషయం తమకు తెలియదని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. "ఆ ఉగ్ర ఘటన జరిగిన నెల తర్వాత మేం ఆఫ్ఘనిస్థాన్‌పై బాంబింగ్ చేశాం. భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నాం. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతం గురించి పూర్తి అవగాహన పెంచుకొని వారిని చుట్టుముట్టేందుకు ఒక నెల సమయం తీసుకున్నాం. తర్వాత ఆఫ్ఘాన్‌లోని దక్షిణ, తూర్పు ప్రాంతంలోని అల్‌ఖైదా స్థావరాలపై దాడులు చేశాం. మేము బిన్‌లాడెన్‌ను చుట్టుముట్టామని భావించాం. అతడిని తోరాబోరా హిల్స్‌కే పరిమితం చేశామనుకున్నాం. పర్వతం దిగివచ్చి లొంగిపోవాలని చెప్పాం. అయితే పిల్లలు, చిన్నారులను అక్కడినుంచి తరలించడానికి ట్రాన్స్‌లేటర్ సహాయంతో కొంత సమయం అడిగాడు. ఆ ట్రాన్స్‌లేటర్ అల్‌ఖైదాకు చెందిన వ్యక్తి. అప్పుడు అతడు సెంట్రల్ కమాండ్ కమాండర్‌కు ట్రాన్స్‌లేటర్‌గా ఉండేవాడు. అతడు అమెరికా మిలిటరీలోకి చొరబడిన విషయం మాకు తెలియలేదు. అందుకే లాడెన్ అభ్యర్థనను అంగీకరించమని ఆ ట్రాన్స్‌లేటర్.. జనరల్ ఫ్రాంక్సును ఒప్పించాడు. దాంతో లాడెన్‌కు సమయం దొరికింది. ఆ సమయంలో మహిళగా వేషం వేసుకొని.. పికప్ ట్రక్ వెనకనక్కి, పాక్‌లోకి పారిపోయాడు. దాంతో మా పోరాటాన్ని పాక్‌వైపు మళ్లించాల్సి వచ్చింది" అని వెల్లడించారు.



# హార్వార్డ్‌లో కాల్పుల కలకలం

అమెరికాలో కాల్పుల ఘటన మరోసారి కలకలం సృష్టించింది. ప్రతిష్టాత్మక హార్వర్డ్ వర్శిటీలోని క్యాంపస్‌లో గుర్తుతెలియని దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదని పోలీసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం షెర్మాన్ స్ట్రీట్‌లో, డానేహే పార్క్, హార్వర్డ్‌లోని రాడ్ క్లిఫ్ క్వాడ్‌కు సమీపంలో ఘటన చోటుచేసుకుంది. సైకిల్‌పై వచ్చిన ఓ దుండగుడు మరో వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్పుల సమయంలో విశ్వవిద్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని సూచించింది. అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్టు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### గ్రేలిస్ట్‌నుంచి బయటపడటం

# బుల్లెట్ ప్రూఫ్ కాదు..

## పాక్‌కు ఎఫ్ఏటీఎఫ్ అధ్యక్షురాలు హెచ్చరిక

ఉగ్రవాద కార్యకలాపాల ఆరోపణలపై పాకిస్థాన్‌కు ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. గ్రేలిస్టునుంచి బయటపడటం అనేది ఉగ్రవాద నిధులు, మనీలాండరింగ్ చర్యలకు బుల్లెట్ ప్రూఫ్ లాంటిది కాదని పేర్కొంది. జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ దగ్గరి బంధువులు మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్టు ఇటీవల వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఆన్‌లైన్ కోర్సులకు నిధులు కూడా సమకూరుస్తున్నట్టు నిఘా నివేదికలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరికలు రావడం గమనార్హం.



ఉగ్రవాద నెట్వర్క్‌ను సులభతరం చేసేందుకు డిజిటల్ వాలెట్లు, డిజిటల్ ఫైనాన్స్ నెట్వర్కింగ్‌లను ఉపయోగించడంపై ఎఫ్ఏటీఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడంతోపాటు వాటి సౌకర్యాల కోసం డిజిటల్ వాలెట్లను ఉపయోగించడం గురించి తమవద్ద ఇంటెల్ నివేదికలు ఉన్నాయని ఎఫ్ఏటీఎఫ్ అధ్యక్షురాలు ఎలిసా డి అండా మద్రాజో పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 2022 అక్టోబరులో పాక్ గ్రే లిస్టునుంచి బయటపడింది. నాటినుంచి పాక్ తమ ఫాలో అప్ ప్రక్రియలో ఉందని ఆమె అన్నారు. గ్రే లిస్టులో ఉండి.. దానినుంచి బయటపడటం అనేది ఉగ్రవాద నిధులు, మనీలాండరింగ్ చర్యలకు బుల్లెట్ ప్రూఫ్ లాంటిది కాదన్నారు. పాక్‌తో సహా వివిధ దేశాలు ఉగ్రవాద నిధులకు వ్యతిరేకంగా చర్యలు అమలు చేయడం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి చర్యలను ఆపేందుకు ఎఫ్ఏటీఎఫ్ నిబద్ధతతో ఉందన్నారు.

# హిట్‌మ్యాన్ సెంచరీ.. కింగ్ హాఫ్ సెంచరీ

## మూడో వన్డేలో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం



హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సెంచరీకి కింగ్ కోహ్లి మెరుపులు జతకలవడంతో సిడ్నీ వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో ఆస్ట్రేలియాపై భారతజట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఆసీస్ తొలుత 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. టీమ్ ఇండియా ఈ లక్ష్యాన్ని 38.3 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది.

ఆసీస్ బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56), మిచెల్ మార్ష్ (41) రాణించారు. టీమిండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్ కృష్ణ తలో వికెట్ తీశారు.

భారత్ ఇన్నింగ్స్‌లో తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మొదటి వికెట్‌కు 69 పరుగులు జత చేశారు. 24 పరుగుల వద్ద గిల్ హేజిల్ వుడ్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి గిల్ వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లి తొలి బంతికే తన పరుగుల ఖాతా తెరిచాడు. మొదటి రెండు వన్డేల్లో వరుసగా డకౌట్ అయిన కోహ్లి ఈ మ్యాచ్‌లో తిరిగి ఫామ్లోకి వచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. వీరిద్దరి ధాటికి ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. వీరు మూడో వికెట్‌కు 169 బంతుల్లో అజేయంగా 168 పరుగులు జత చేశారు. రెండో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన రోహిత్ ఈ వన్డేలోనూ అద్భుతంగా రాణించి అద్భుతమైన సెంచరీ (125 బంతుల్లో 121 పరుగులు) చేశాడు. రోహిత్ శర్మకు మొత్తంమీద అంతర్జాతీయ క్రికెట్‌లో ఇది 50వ సెంచరీ. వన్డేల్లో అతడికిది 33వ శతకం. ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసింది కూడా రోహిత్ శర్మనే. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లి (5 సెంచరీలు) ఉన్నాడు. మొదటి రెండు వన్డేల్లో విఫలమైన కోహ్లి ఈ మ్యాచ్లో తిరిగి లయ దొరకబుచ్చుకున్నాడు. 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వన్డే కెరీర్లో 75వ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ మాత్రమే ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించినప్పటికీ భారత్ ఇంతకుముందే సిరీస్ కోల్పోయింది. తొలి రెండు వన్డేల్లో భారత్ ఓడిపోవటంతో ఆస్ట్రేలియా 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

### సీనియర్ల ఫీల్డింగ్ అదుర్స్

ఈ మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్, కోహ్లి అద్భుతమైన ఫీల్డింగ్‌తో అబ్బురపరిచారు. విరాట్ కోహ్లి షార్ప్ క్యాచ్‌ను అందుకోగా.. రోహిత్ చురుకైన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 23వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ అవుట్‌సైడ్ ఆఫ్‌లో వేసిన బంతిని ఆసీస్ బ్యాటర్ మాథ్యూ షార్ట్ బలంగా బాదాడు. అతడు కొట్టిన వేగం చూసి అంతా ఫోర్ వెళ్లడం ఖాయమని భావించారు. కానీ, స్కేర్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న విరాట్ కోహ్లి సూపర్ క్యాచ్ అందుకున్నాడు. ఆ దెబ్బకు షార్ట్ (30) తీవ్ర నిరాశతో పెవిలియన్ బాట పట్టాడు. సిడ్నీ మైదానమంతా కోహ్లి పేరుతో హోరెత్తిపోయింది. ఇక రోహిత్ శర్మ కూడా తన ఫిట్నెస్ పవర్ ఏంటో చూపించాడు. అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసాలతో పలుమార్లు బంతిని ఆపాడు. వన్డే వరల్డ్ కప్ వరకు మరో రెండేళ్లపాటు ఎలా నెట్టుకొస్తారోననే అనుమానాలు కలిగిన వారికి రోహిత్, విరాట్ తమ ఫీల్డింగ్ తో బదులిచ్చారు. విరాట్ కోహ్లి అంటే మైదానంలో ఎప్పుడూ చురుగ్గానే ఉంటాడు. అయితే, గత రెండు మ్యాచుల్లో డకౌట్ కావడంతో సిడ్నీ మ్యాచ్ అనంతరం వీడ్కోలు చెబుతాడనే చర్చ సాగింది. కానీ, విరాట్ మాత్రం ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు కనిపించలేదని మాజీలు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సిరీస్ కోసం నాజూగ్గా తయారై వచ్చిన రోహిత్ .. ఫీల్డింగ్, రన్నింగ్లో ఎలా ఉంటాడోనని సందేహాలు వచ్చాయి. వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ సూపర్ ఫీల్డింగ్‌తో తాము వచ్చే వన్డే వరల్డ్ కప్లోనూ ఆడతామని వీరిద్దరూ చెప్పకనే చెబుతున్నారు.



# వన్డేల్లో కోహ్లి రికార్డు

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. పెర్త్, అడిలైడ్ మ్యాచ్ లో డకౌటైన కోహ్లి.. సిడ్నీ వేదికగా జరిగిన మూడో వన్డేలో మాత్రం ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ వన్డేలో అజేయంగా 74 పరుగులు చేసిన విరాట్.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును బ్రేక్ చేశాడు. వన్డే ఛేజింగ్‌ల్లో అత్యధిక 50పై చిలుకు స్కోర్లుచేసిన బ్యాటర్‌గా సచిన్ టెండూల్కర్ ప్రపంచ రికార్డును కోహ్లి సమం చేశాడు. వన్డే ఛేజింగ్‌లో 70 సార్లు 50పై చిలుకు స్కోర్ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు సచిన్(70) పేరిట ఈ రికార్డు ఉంది.

### వన్డే ఛేజింగ్‌లలో అత్యధికంగా 50 ప్లస్ స్కోర్లు

1. *విరాట్ కోహ్లీ (ఇండియా) - 70*
2. *సచిన్ టెండూల్కర్ (ఇండియా) - 70*
3. *రోహిత్ శర్మ (ఇండియా) - 55*
4. *జాక్వెస్ కల్లిస్ (సౌతాఫ్రికా) - 50*

అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానానికి

ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డే ఫార్మాట్లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా విరాట్ కోహ్లి నిలిచాడు. ఈ మ్యాచ్‌లో అర్ధ సెంచరీతో వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల (14,235 పరుగులు, 293 ఇన్నింగ్స్) వీరుడిగా నిలిచాడు. ఇంతకు ముందు మూడోస్థానంలో ఉన్న కోహ్లి.. ఈ మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కరను (14,234 పరుగులు) అధిగమించాడు. కోహ్లి కంటే ముందు 452 ఇన్నింగ్స్‌లో 18,426 పరుగులతో సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అంతేకాదు అతి తక్కువ ఇన్నింగ్స్ లోనే పద్నాలుగు వేల పరుగుల మైలురాయిని అధిగమించిన ఆటగాడిగానూ కోహ్లి నిలిచాడు.

### అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్లు

| | | |
|---|---|---|
| సచిన్ టెండుల్కర్ (ఇండియా) | - 452 ఇన్నింగ్స్ | 18426 పరుగులు |
| విరాట్ కోహ్లి (ఇండియా) | - 293 ఇన్నింగ్స్‌లో | 14235 పరుగులు |
| కుమార్ సంగక్కర (శ్రీలంక) | - 380 ఇన్నింగ్స్‌లో | 14234 పరుగులు |
| రిక్కీ పాంటింగ్ (ఆస్ట్రేలియా) | - 365 ఇన్నింగ్స్‌లో | 13704 పరుగులు |
| సనత్ జయసూర్య (శ్రీలంక) | - 433 ఇన్నింగ్స్‌లో | 13430 పరుగులు |

# సత్తా చాటిన హర్షిత్ రాణా

ఆస్ట్రేలియా గడ్డపై టీమిండియా యువ ఆటగాడు హర్షిత్ రాణా.. తనపై వస్తున్న విమర్శలకు తన అద్భుత ప్రదర్శనతోనే సమాధానిమిస్తున్నాడు. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ సత్తాచాటాడు. అతడి బౌలింగ్ దాటికి ఆసీస్ కేవలం 236 పరుగులకే పరిమితమైంది. మొత్తంగా 8.4 ఓవర్లు బౌలింగ్ చేసిన రాణా.. 39 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అలెక్స్ క్యారీ, కూపర్ కొన్నోలీ వంటి కీలక వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ కెరీర్లో రాణాకు ఇవే అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం.



అయితే ఆసీస్ టూరు రాణాను ఎంపిక చేయడాన్ని చాలా మంది తప్పుబట్టారు. గంభీర్ మద్దతు వల్లే అతడిని జట్టులోకి తీసుకున్నారని రవిచంద్రన్ అశ్విన్, కృష్ణమాచారి శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రికెటర్లు సైతం విమర్శించారు. అయితే విమర్శకులను తిప్పికొడుతూ పూర్తిగా మెరిట్ ఆధారంగానే రాణాను సెలక్ట్ చేశామని, అతడిని టార్గెట్ చేయడం అపండి అంటూ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ బదులిచ్చాడు.

గంభీర్ నమ్మకాన్ని రాణా నిలబెట్టుకున్నాడు. తొలి వన్డేలో వికెట్ పడగొట్టనప్పటికీ.. రెండో వన్డేలో 24 పరుగులతో పాటు 2 వికెట్లు సాధించాడు. ఇక మూడో వన్డేలో కూడా అర్ష్ దీప్ సింగ్‌ను కాదని మరీ హర్షిత్‌ను టీమ్ మెనేజ్మెంట్ ఆడించింది. ఆ నమ్మకాన్ని రాణా వమ్ము చేయలేదు. నాలుగు వికెట్లు పడగొట్టి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఇదే తరహా ప్రదర్శనలు కనబరిస్తే అతడు వన్డే జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడం ఖాయం.




# మహిళల వన్డే ప్రపంచ కప్

- సెమీస్‌లో భారత్ ప్రత్యర్థి ఆస్ట్రేలియా
- చివరి లీగ్ మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన సౌతాఫ్రికా

మహిళల వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరో తేలిపోయింది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆస్ట్రేలియాతో భారత్ సెమీస్‌లో తలపడనుంది. శనివారం ఇండోర్‌లో జరిగిన లీగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఆస్ట్రేలియా చిత్తుగా ఓడించింది. అలానా కింగ్ (7/18) విజృంభించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 24 ఓవర్లలో 97 పరుగులకే కుప్పకూలింది. లారా వోల్వార్డ్ (31), సినాలో జాఫ్తా (29), నాడిన్ డిక్లర్క్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. 98 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 16.5 ఓవర్లలో ఛేదించింది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (5), ఎలిస్ పెర్రీ (0) త్వరగానే పెవిలియన్ చేరినా.. జార్జియా వాల్ (38), బెత్ మూనీ (42) నిలకడగా ఆడి జట్టును గెలిపించారు.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా(13), సౌతాఫ్రికా(10), ఇంగ్లాండ్ (9), భారత్(6) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నీ సెమీస్‌కు చేరాయి. ఆదివారం భారత్ చివరి లీగ్ మ్యాచ్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఇందులో గెలిచినా భారత్ ఖాతాలో ఎనిమిది పాయింట్లే ఉంటాయి. ఆదివారం న్యూజిలాండ్‌తో ఇంగ్లాండ్ తలపడాల్సి ఉంది. ఇందులో గెలిచినా ఇంగ్లీష్ జట్టు ఖాతాలో 11 పాయింట్లే ఉంటాయి. కాబట్టి.. 13పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియాతో నాలుగో స్థానంలో ఉన్న భారత్ ఈ నెల 30న జరిగే సెమీస్‌లో తలపడనుంది.

# ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు వేధింపులు


ఆస్ట్రేలియా మహిళా జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్లను ఓ ఆకతాయి వేధింపులకు గురిచేయడంతో అతడిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై బీసీసీఐ స్పందించింది. క్రీడాకారిణులతో అనుచితంగా ప్రవర్తించడం దురదృష్టకరమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు దేశ గౌరవాన్ని దెబ్బతీస్తాయన్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులను అభినందించారు. ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సైతం పోలీసులకు ఫిర్యాదుచేసింది. గురువారం తమ ప్లేయర్లు హోటల్ గది నుంచి కెఫేకు నడిచి వెళ్తుండగా నిందితుడు వారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెల్లడించింది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని భారత అధికారులను కోరింది. వన్డే ప్రపంచ కప్ కోసం భారత్‌కు వచ్చిన ఆస్ట్రేలియా మహిళా జట్టు ఇండోర్‌లోని రాడిసన్ బ్లూ హోటల్లో బస చేసింది. ఈ క్రమంలో ఆ జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్లు గురువారం హోటల్ గది నుంచి కెఫేకు నడిచివెళ్తుండగా ఓ ఆకతాయి వారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు జట్టు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితుడు అకీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

## కొన్ని సందర్భాలలో తప్పదు!



పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు నటి జాన్వీకపూర్. తాను ఎన్నోసార్లు అలా ఉన్నాననీ చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత కరణ్ జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. "సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలున్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులుంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలి" అని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్టు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు.

## 'మాస్‌జాతర'.. 27న ట్రైలర్ ఫీస్ట్



రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా దర్శకుడు భాను బోగవరపు తెరకెక్కించిన మాస్ ఎంటర్టైనరే "మాస్ జాతర". సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఫైనల్‌గా ట్రైలర్ ట్రీట్‌కి డేట్ ఇచ్చేశారు. రవితేజపై ఒక మాస్ పోస్టర్‌తో ట్రైలర్‌ని మేకర్స్ అక్టోబర్ 27న రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేసేసారు. ఇక ఈ ట్రైలర్‌తో హైప్ ఎక్కడికి వెళుతుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండ గా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహించారు. అక్టోబర్ 31న గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అయ్యింది మాస్‌జాతర!

## ఆ ఛాన్స్ దిలీప్‌కేనా!?



ఈమధ్య సెన్సేషనల్ బజ్ క్రియేట్ చేసిన భారీ మల్టీస్టారర్ కాంబినేషన్ ఏదన్నా ఉందీ అంటే అది సూపర్ స్టార్ రజినీకాంత్, యూనివర్సల్ హీరో కమల్‌హాసన్‌ల కలయిక అని చెప్పాలి. వీరి కాంబినేషన్ కోసం చాలామంది దర్శకుల పేర్లు వినిపించాయి. కానీ ఇప్పుడు మరో క్రేజీ డైరెక్టర్ పేరు వైరల్‌గా మారింది. ఆ దర్శకుడు ఎవరో కాదు సూపర్ స్టార్‌తో ఆల్రెడీ జైలర్‌లాంటి భారీ సక్సెస్ కొట్టిన దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్. ఇప్పుడు జైలర్-2 చేస్తున్న ఈ దర్శకుడు నెక్స్ట్ ప్రాజెక్ట్‌గా ఆ భారీ కాంబినేషన్ టేకాఫ్ చేయనున్నట్టు ఇప్పుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజముందో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేవరకూ చెప్పలేం.

### అనుమతి లేకుండా
## చిరు పేరు వాడొద్దు

చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వ్యాపార ప్రయోజనాలకు వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో



చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించవద్దని హెచ్చరించింది. ఇప్పటికే అలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది.

## బ్రేక్ లేకుండా షూట్ చేశాం



సుధీర్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో రూపొందుతోంది. హిందీ, తెలుగు భాషల్లో నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని గురించి నిర్మాత శివన్ నారంగ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "జటాధర" విడుదలయ్యాక క్లైమాక్స్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. దీనికోసం మూవీ టీమ్ మొత్తం ఎంతో కష్టపడింది. సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా నిరంతరం సెట్లో ఉంటూ శ్రమించారు. వాళ్ల కష్టాన్ని అంకితభావం అనడంకంటే భక్తి అనాలని ఉంది. మూడు రోజులు బ్రేక్ తీసుకోకుండా నిరంతరం దీని చిత్రీకరణ జరిగింది. ఈ క్లైమాక్స్‌ను చిత్రీకరించడం ఎంతో సవాలుగా అనిపించింది. అదే సినిమాకు హైలైట్. రెండు శక్తిమంతమైన శక్తులు ఢీకొంటే ఎలా ఉంటుందో తెరపై చూస్తారు. ఇప్పటివరకూ ఏ సినిమాకూ ఇలాంటి క్లైమాక్స్ లేదు" అని నిర్మాత శివన్ నారంగ్ తెలిపారు. ఈ సినిమా గురించి సుధీర్‌బాబు ఇటీవల మాట్లాడుతూ.. "ఈ చిత్రంలోకి అడుగుపెట్టడం నాకు ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. మర్చిపోలేని అనుభవమిది. శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు. విజువల్‌గా, ఎమోషనల్‌గా అద్భుతంగా ఉంటుంది" అన్నారు.

### ట్రయాంగిల్ స్టోరీ..
## ది గర్ల్‌ఫ్రెండ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో యువ హీరో దీక్షిత్‌శెట్టి హీరోగా దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ చిత్రమే "ది గర్ల్ ఫ్రెండ్". ఇదివరకే వచ్చిన టీజర్‌తో సాలిడ్ కంటెంట్‌ని ప్రామిస్ చేసిన ఈ సినిమానుంచి ఇప్పుడు దానికిమించి ఇంట్రెస్టింగ్ ట్రైలర్ కట్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. యువ జంట నడుమ ఒక ట్రై యాంగిల్ రిలేషన్‌షిప్.. అందులోని డిఫరెంట్ షేడ్స్‌ని రాహుల్ రవీంద్రన్ ప్రెజెంట్ చేసిన విధానం ఎంగేజింగ్‌గా ఉంది. రష్మిక, అను ఇమ్మాన్యుయేల్, దీక్షిత్‌శెట్టిలు సాలిడ్ పెర్ఫామెన్స్‌లు చూపించగా.. వర్సటైల్ ఆర్టిస్ట్ రావు రమేష్ ఇంకా రష్మిక, దీక్షిత్‌ల నడుమ కొన్ని సన్నివేశాలు మంచి హార్ట్ హిట్టింగ్‌గా కూడా ఉన్నాయి. ఇక ఇందులో కట్స్‌కానీ సంగీతంకానీ అంతే ఫ్రెష్‌గా కనిపిస్తూ సినిమాపై మరింత ఆసక్తి పెంచాయి. నవంబర్ 7న రిలీజవుతున్న సినిమా ప్రామిసింగ్‌గానే అనిపిస్తోంది.

"రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా సినిమాకు కనెక్టవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే సినిమాను రూపొందించగలిగాను. ట్రెండ్‌లోవున్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కన పెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. 13 ఏళ్లనుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. ఐదేళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చింది" అని 'ది గర్ల్‌ఫ్రెండ్' గురించి చెప్పు కొచ్చాడు దర్శకుడు రాహుల్ రవీంద్రన్.

## డ్యూడ్.. ఈసారి సైన్స్ ఫిక్షన్‌తో..

యాక్టర్ కమ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది సౌత్ సినిమాగా మారాడు. ఆయన నటించిన బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాలూ బాక్సాఫీస్ దగ్గర వంద కోట్ల కలెక్షన్స్‌తో దుమ్ములేపాయి.దీంతో ప్రదీప్ రంగనాథన్ ట్యాలెంట్‌కు అంతా ఫిదా అవుతున్నారు. ఇక ఈ హీరోనుంచి నెక్స్ట్ రాబోతున్న



సినిమాలపై ప్రేక్షకులు మరింత ఆసక్తి చూపుతున్నారు. ప్రదీప్ నెక్స్ట్ చిత్రంగా ఎల్ఐసీ (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ) డిసెంబర్‌లో కానుంది. అయితే, ఈ సినిమా తర్వాత ప్రదీప్ మరోసారి మెగా ఫోన్ పట్టుకోనున్నాడు. తానే హీరోగా ఓ భారీ సైన్స్ ఫిక్షన్ తెరకెక్కించేందుకు ప్రదీప్ రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుంటే -లవ్ టుడే, డ్రాగన్, డ్యూడ్‌లతో మార్కెట్‌ను గట్టిగా సెట్ చేశాడు ప్రదీప్. అయితే డ్యూడ్ 100 కోట్ల క్రెడిట్ మాత్రం తెలుగు ఆడియెన్స్‌కి ఇచ్చాడు. తన మూడు సినిమాలు తెలుగు ఆడియెన్స్ సపోర్ట్ లేకుండా 100 కోట్ల మార్క్ దాటేవి కాదని తెలిపిన కామెంట్స్ ఇప్పుడు తనను తెలుగు ఆడియెన్స్‌కి మరింత దగ్గర చేసాయి. ఇక మైత్రి మూవీ మేకర్స్ తెరకెక్కించిన డ్యూడ్ ఎక్కడ వరకూ వెళ్లి ఆగుతాడో చూడాలి.